మారేడుబాకలో అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రజాశక్తి - మండపేట.

మండలంలోని మారేడుబాక గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.06కోట్లతో అగ్నిమాపక కేంద్రం నూతన భవనం, ప్రహరీ, అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగులంల జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు మచ్చా నాగు, పసలపూడి శ్రీను, గంగరాజు, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి వరద ఉధృతి

- 9.31 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- మొదటి ప్రమాద హెచ్చరిక అవకాశం
- భయం గుప్పిట్లో లంక గ్రామాలు

ధవళేశ్వరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, కొవ్వూరు

గోదావరి నది వరద మరోసారి ఉగ్రరూపం దాల్చింది. ధవళేశ్వర్యం బ్యారేజీ నుంచి 9,31,541 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో లంక గ్రామాల్లోని ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వరద ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించే అవకాశాలున్నాయి. గత వారంలో పెరిగిన వరద క్రమంగా తగ్గుముఖం పట్టినా ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురవడంతో మరోసారి వరద పోటెత్తుతోంది. భద్రాచలం వద్ద శనివారం సాసాయంత్రం 5 గంటలకు 47.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. అక్కడ 24 గంటల క్రితం 42 అడుగులు నమోదైన విషయం విదితమే. ప్రస్తుతం 5 అడుగుల మేరకు నీటిమట్టం పెరిగింది. మరో అడుగుకు చేరితే భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతి కొనసాగటంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, కోనసీమలోని పరీవాహక ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. భద్రాచలం నుంచి వస్తున్న ప్రవాహాన్ని అంచనా వేసుకుని ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం అయ్యారు. కాటన్ బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ వద్ద శనివారం సాయంత్రం 5 గంటలకు 11.40 అడుగుల నీటి మట్టం నమోదు కాగా 9,31,541 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. 24 గంటల క్రితం ఇక్కడ నుంచి 10 అడుగుల నీటిమట్టం నమోదు కాగా 7.52 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 10,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.14 మీటర్లు నీటి మట్టం ఉంది.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద నీరు పోటెత్తుతుండటంతో వరద ప్రవాహం కొనసాగుతోంది. పి.గన్నవరం నియోజకవర్గంలో చాకలిపాలెం, కనకాయిలంక కాజ్‌వే, అయినవిల్లి ఎదురుబిడిం కాజ్‌వే, మామిడికుదురు మండలం అప్పనపల్లి, బి.దొడ్డవరం, పెదపట్నంలంక, అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం, మూలపాలం, కొందుకుదురు, అయినవిల్లిలంక, పల్లపులంక శానపల్లిలంక, అద్దంకివారిలంక, పి.గన్నవరం మండలం శివాయలంక, గంటిపెదపూడిలంక, అరిగెలవారిలంక, ఊడిమూడిలంక, బూరుగులంక, పెదపట్నం తదితర లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది. తూర్పు గోదావరి జిల్లాలో బ్రిడ్జి లంక, ఎదుర్లమ్మలంక, కేతావారి లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో స్థాన ఘట్టాలను వరద నీరు ముంచెత్తి క్షేత్రానికి సమాంతరంగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్తగా పట్టణ పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆదివారం నాటికి వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

డిమాండ్ మేరకు ఇసుక సరఫరా చేయాలి

కలెక్టర్, కమిటీ ఛైర్మన్ ఆర్.మహేష్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లాలో నిర్మాణ రంగాలకు అవసరమైన డిమాండ్ మేర కు స్టాకు యార్డుల ద్వారా ఇసుక ను సరఫరా చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆర్డిఓలు, భూగర్భ గనుల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో కలెక్టర్, కమిటీ ఛైర్మన్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనుమతిలేని స్టాక్ పాయింట్ల వద్ద ఇసుకను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కపిలేశ్వరపురం ఇసుక రీచ్ వద్ద 55 వేల మెట్రిక్ టన్నులు, అమలాపురం నందు 2,360 మెట్రిక్ టన్నులు, పి.గన్నవరంలో 436 మెట్రిక్ టన్నులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. స్వాధీనపరుచుకున్న ఇసుకను టన్నుకు నిర్దేశించిన ఖర్చును రాబడుతూ సరఫరా చేయాలని ఆదేశించారు వర్షాకాలం డిపోల లో ఇసుక అమ్మకాలు, స్టాక్ యార్డ్‌లో నుండి డిమాండ్ కు అనుగుణంగా చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పది వేల మెట్రిక్ టన్నుల వరకు నిర్మాణ రంగాలకు రోజువారిగా డిమాండ్ ఉందని ఆ ప్రకారం సరఫరా చేయాలని ఆదేశించారు. మండల డివిజన్ స్థాయిలలో నియమిం పబడ్డ టాస్క్‌ఫోర్స్ టీములు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ హియరింగ్, సిఆర్ జెడ్ పర్యావరణ అనుమతులు అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మాధవి, ఆర్‌డిఓలు పి.శ్రీకర్ దేవరకొండ అఖిల,డిపిఒ శాంతిలక్ష్మి, భూగర్భ గనుల శాఖ ఎడి ఎల్.వంశీధర్‌రెడ్డి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, రహదారుల భవనాల శాఖ జల వనరులశాఖ ఇంజినీర్లు, జిఎస్‌డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ సు విజయ్ పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

గోదావరికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లాలో ఆర్‌డిఒలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు అప్రమత్తంగాఉండాలని ఆదేశించారు.

రామచంద్రపురం: గోదావరి నదికి పెరుగుతున్న వరద ప్రవాహం దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల తెలిపారు. ఆమె శనివారం కోటిపల్లి వద్ద గౌతమీ గోదావరి నదిని పరిశీలించారు. వరదలు నిమిత్తం కోటిపల్లి గ్రామ ప్రజలకు పునరావాస కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అదేవిధంగా ఐలాండ్ గ్రామమైన శేరిలంక గ్రామం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదలకు గురయ్యే ప్రమాదం ఉన్న కోటిపల్లి, శేరిలంక గ్రామాల్లో ప్రజలకు మంచినీటి టిన్లను ఏర్పాటు చేస్తారని వివరించారు. వరద ప్రభావం ఎక్కువగా ఉంటే లంకల్లో ఉన్న పశువులను ఒడ్డుకు తరలించేందుకు తగు చర్యలు తీసుకుంటామని యానిమల్ హస్బెండ్ డిపార్ట్మెంట్ అధికారుల ఆర్‌డిఒకు వివరించారు . వరద సమయంలో గజతగాళ్లను అందుబాటులో ఉంచుతామని ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తెలియజేశారు . పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ శానిటేషన్ ప్రతి రోజూ జరుగుతోందని ఆర్‌డిఒకు వివరించారు. గోదావరికి మళ్లీ వరద నీటి ప్రవాహం పెరుగుతున్నందున ఎప్పటికప్పుడు ఏటిగట్టును పరిశీలించి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆర్‌డిఒ సూచించారు. ఆమె వెంట రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్, గ్రామ సర్పంచ్ పేమ్మడి బేబీ సూరిబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు. **అమలాపురం:** గోదావరి వరద ప్రభావం తగ్గేవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఒ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శనివారం ముమ్మిడివరం మండలంలో గోదావరి ఉధృతి వరద ప్రభావ పరిస్థితుల పట్ల ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. **అయినవిల్లి:** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు తో గోదావరికి భారీగా వరద పోటెత్తడంతో దిగువనున్న లంక గ్రామాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది దీంతో లంక గ్రామాల వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శనివారం కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్ అయినవిల్లి లంక వెదురుబిడెం కాజ్‌వే వద్ద వరద ఉధతిని, లోతట్టు ప్రాంతాలను ఆయన పరిశీలించారు ఎప్పటి కప్పుడు వరద పరిస్థితిని సమీక్షించాలని వారికి తగు సదుపాయాలు కల్పించాలని అధికారులకు సిబ్బందికి ఆదేశించారు. అనంతరం తొగరి పాయి వంతెన వద్ద, వెలవలపల్లి, చింతనలంకలో ఉన్న వినాయక నిమజ్జనం పాయింట్లు పరిశీలించారు ఆయన వెంట తహశీల్దార్ విద్యాపతి తదితరులు ఉన్నారు. **మామిడికుదురు:** గోదావరి వరద గంట గంటకు పెరుగుతున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాల లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్, తహశీల్దార్ పి.సునీల్ కుమార్, డిప్యూటీ ఎంపిడిఒ అడబాల శ్రీనివాసరావు సూచించారు.

నకిలీ సర్టిఫికెట్లపై విచారణ చేయాలి

సిపిఎం డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు, జి.దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీలో నకిలీ జనన, మరణ సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడిన వారిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక గొల్లగూడెంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నందు శనివారం జరిగిన సమావేశంలో వారు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అమలాపురం మున్సిపాలిటీలో నకిలీ జనన, మరణ సర్టిఫికెట్ల జారీకి కాసులకు కక్కుర్తి పడి కొందరు సిబ్బంది అక్రమంగా నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు వెలువడ్డాయని అన్నారు. గత గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో విషయం వెలుగులోకి వచ్చిందని, దీనిపై పూర్తి స్థాయిలో లో విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమా లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అమలాపురం మున్సిపాలిటీలో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది చేతివాటం ఈ నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారానికి ఆజ్యం పోసిందని అన్నారు. నకిలీ సర్టిఫికెట్ల వెనుక చాలా బలమైన నెట్‌వర్క్ ఉందని ఆరోపించారు. కింద నుంచి పై వరకు చేతులు మారే అవకాశం ఉందని దీనివల్లనే ఇంతకాలం ఈ వ్యవహారం బయటకు రాలేదని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నకిలీ సర్టిఫికెట్లు వల్ల అర్హులైన వారు తీవ్ర ఇబ్బందులు గురవుతారు అని వారు వాపోయారు.



ఉమేష్‌ను సత్కరిస్తున్న కామరాజుపేట గ్రామస్తులు

పిఎసిఎస్ అధ్యక్షుడు ఉమేష్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం సహకార సొసైటీ అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన చిక్కం ఉమా మహేశ్వరరావు (ఉమేష్)ను శనివారం అదే గ్రామ పంచాయతీ కామరాజుపేట గ్రామస్తులు సత్కరించారు. కామరాజుపేటలో సొసైటీ అధ్యక్షునిగా నియ మితులైన ఉమేష్‌కు ఎంపిటిసి సభ్యురాలు తాళ్ల లక్ష్మీనరసాయమ్మ, గ్రామపెద్దలు దుశ్శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. రైతులు ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు దోనిపాటి వెంకట రామలక్ష్మి, రైతు నాయకులు చిక్కం పెద్దబ్బులు, నాగులపల్లి పాపయ్య రాజు, సలాది శ్రీనివాసరావు, గ్రామపెద్దలు తాళ్లరవి, దోనిపాటి సూర్య, నామాడి నాగేశ్వరరావు, తాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడిలంక ప్రాథమిక పాఠశాలలో రూ.15.40లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శనివారం సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ చెరుకూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

కార్టూన్ 'నిజం'

ట్రంప్ గొంతెమ్మ కోరికలు...

నిమజ్జనాలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు

ప్రాంతాలను పరిశీలిస్తున్న రామచంద్రపురంఆర్‌డిఒ, డిఎస్‌పి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వచ్చే నెల 5వ తేదీ నుంచి జరిగే గణేష్ నిమజ్జనాలకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, పటిష్టమైన చర్యలు చేపట్టాలని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల సూచించారు. నిమజ్జనాలు జరిగే కోటిపల్లి గోదావరి రేవు వద్ద, రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో ఘాట్లను ఆమె శనివారం పరిశీలించారు. పంచాయతీరాజ్, మున్సిపల్ కమిషనర్ల పలు సూచనలు చేశారు. బార్కెడ్లు కట్టించి శానిటేషన్ చేయించాలని, పోలీస్ సిబ్బందిని ఉంచి నదులలో, కాలువలలోను, పిల్లలను, పెద్దలను వెళ్లనీవ్వకుండా గజ ఈతగాళ్ల సమక్షంలో నిమజ్జనం చేయాలన్నారు. ఆమె వెంట రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్, అధికారులు ఉన్నారు.

నిమజ్జన చేయు ప్రాంతాల పరిశీలన

కొత్తపేట: గణపతి నవరాత్రులు ముగింపు అనంతరం నిమజ్జనలు చేయు కాలవ పాంచాలరేవులను ఆర్‌డిఒ పి.శ్రీకర్ శనివారం పరిశీలించారు.మండల పరిధిలోని వానపల్లి గ్రామంలో వినాయక విగ్రహాల నిమజ్జన ప్రతి ఏటా చేసే ప్రదేశాలైన వానపల్లి పిహెచ్‌సి దగ్గరలో గల పాంచాలరేవు, వానపల్లి పంచా యతీ, పల్లాలమ్మ అమ్మవారి గుడి వద్ద గల పాంచాల రేవులను సందర్శించి గ్రామ స్థాయి, మండల స్థాయి అధికారులకు గణేష్ విగ్రహాల నిమజ్జన విషయమై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై సూచ నలు జారీ చేశారు. రేవుల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిం చారు. మండలంలోని అన్నీ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన కమిటీ సభ్యులు అధికార యంత్రాంగానికి సహకరించి నిమజ్జన కార్యక్రమలను విజయవంతంగా ముగించాలన్నారు. ఆయన వెంట. తహశీల్దారు వై.రాంబాబు, విఆర్ఒలు, గ్రామ కార్యదర్శి, నిమజ్జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కొత్తపేట ఆర్‌డిఒ, అధికారులు

విధి నిర్వహణలో చేసిన సేవలతోనే గుర్తింపు

శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - కాట్రేనికోన

విధి నిర్వాహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని ఎంపిపి కోలాటి సత్యవతి అన్నారు. కాట్రేనికోన గ్రంధి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో శనివారం ఎంపిడిఒ ఎం.వెంకటచలం అధ్యక్ష తన మండలపరిషత్ పరిపాలన అధికారి ఎంహెచ్ఎస్.శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ శ్రీనివాసరావు 33 ఏళ్ళు పాటు ఉద్యోగ కాలంలో పని చేసిన ప్రతి చోట అంకిత భావంతో సేవలు అందించడమే గుర్తింపు నిచ్చాయన్నారు. అనంతరం శ్రీనివాసరావు దంపతు లను సంబంధిత సిబ్బంది, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నేల కిషోర్, తహశీల్దార్ సుబ్బలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుబ్రహ్మణ్యం , సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్, నల్లా నరసింహమూర్తి, కోలాటి సత్యం, ఇఒపిఆర్‌డి మమత, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2న దీప్తి కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పర్యవేక్షణలో సెప్టెంబర్ 2న మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌మేళా నిర్వహించబడుతుందని కరస్పాండెంట్ డివివి సత్య నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 కంపెనీల ప్రతినిధులతో సుమారు వెయ్యి ఉద్యోగాలకు అవకాశాలు కల్పిస్తారన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, బిటెక్, పిజి పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని అన్నారు. జిల్లా డిఎస్‌డిఒ డి.హరిశేషు ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తారని అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బయోడేటాతో హాజరుకావాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోకారంగారావు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ జగతా దుర్గా సురేష్ పాల్గొన్నారు

బాలికలు క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

బాలికలు క్రమశిక్షణ మెలిగి, అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సిహెచ్.రాజేష్ సూచించారు. శనివారం గొల్లవిల్లి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌లో వార్డెన్ వై.రోజా పుష్ప అధ్యక్ష తన విద్యార్థినిలకు అగాహనా సదస్సు నిర్వహించారు. ఆకతాయిల పట్ల అనునిత్యం విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని చదువుకునే వయసులో చదువు పైనే దృష్టి పెట్టి లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని అన్నారు. తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ రాజేష్ సూచించారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్

ప్రజల పక్షాన పనిచేసే పత్రిక ప్రజాశక్తి

- 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో ఎంఎల్ఎ బండారు

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రజల పక్షాన పక్షాన పనిచేసే పత్రిక ప్రజాశక్తి అని కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను శనివారం వాడపాలెంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ ఉన్నది ఉన్నట్లుగా రాసే పత్రిక ప్రజాశక్తి అని, అందుకే ప్రజాశక్తి ప్రజల పక్షాన్ని పనిచేస్తోందని అన్నారు. యాజమాన్యం లేకుండా ప్రజలతో నడిచే పత్రిక ఉన్నదంటే అది ఒక ప్రజాశక్తి పత్రిక అని అన్నారు. ప్రజాశక్తి పత్రికలో వచ్చే కథనాలు ఆయా శాఖల అధికారులకు కనువిప్పు కలిగిస్తాయని అన్నారు. ప్రతి రోజూ తోటి పత్రికలతో పాటు ప్రజాశక్తి పత్రికను చదివిన తర్వాతే బయటకు వస్తానని ఎంఎల్ఎ సత్యానందరావు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రిపోర్టర్స్ వాకాడ బాబులు (కొత్త పేట), డి.గనిరాజు (ఆలమూరు), జె.సహదేవుడు (రావులపాలెం), రిపోర్టర్ జనార్ధనరావు, (కపిలేశ్వపురం), డిఒ కె.ప్రకాష్, కూటమి నాయకులు పల్లి ఏసు, బిర ఇస్సాక్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి కన్నబాబుకు రమణారావు పరామర్శ



పరామర్శిస్తున్న రమణారావు తదితరులు

ప్రజాశక్తి - అమలాపురం

పితృ వియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబును శనివారం కాకినాడలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత, గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. కన్నబాబు తండ్రి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సత్యనారాయణ చిత్రపటానికి రమణారావుపూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్, మాజీ రుడా ఛైర్మన్ మేకపాటి షర్మిల రెడ్డి, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జానకి ప్రసాద్ సేవలు చిరస్మరణీయం

జానకి ప్రసాద్ (చిన్నా) చిత్రపటం వద్ద నివాళలర్పిస్తున్న ఎంపిపి, వైద్యబృందం

ప్రజాశక్తి - అంబాజీపేట

దాతలు సహాయ, సహకారాలతో గర్భిణులకు పోషకాహారం, సీమంతాలు నిర్వహించిన పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ మేడిది రంగా జానకి ప్రసాద్ (చిన్నా) సేవలు చిరస్మరణీయమని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం మాజీ ఛైర్మన్ జానకి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైద్యాధికారి కెవిఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా పిహెచ్‌సి అభివృద్ధికి కషి చేశారన్నారు. సిహెచ్ఒ బి.అప్పారావు, హెల్త్‌అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్రతినెలా గర్భిణులకు మెరుగైన వైద్యసేవలతో పాటు పౌష్టికాహారం, ఫ్రూట్స్, పోషకాహారం, ఉచిత ప్రయాణ సదుపాయం అందించడంలో మేడిది చిన్నా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నల్లా నాగమౌళి, తోనేటి సుబ్బయ్య, మేడిది రామదాసు, పిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సంచార జాతుల కోసం మాట్లాడే అర్హత వైసిపికి లేదు

పెంద్ర రమేష్

ప్రజాశక్తి - అయినవిల్లి

సంచార జాతుల కోసం మాట్లాడే కనీస అర్హత వైసిపికి లేదని రాష్ట్ర బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయా ంలో సంచార జాతులను పూర్తిగా అణచి వేతకు గురయ్యాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపి విభజన తర్వాత తొలి సారిగా సంచార జాతులను గుర్తించిన ఏకైక పార్టీ టిడిపి అని గుర్తు చేశారు. సంచార జాతులను గుర్తించి ఆరోజు నారా చంద్రబాబు ఎంబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండు విడ తల్లో రూ.160 కోట్ల బడ్జెట్ కేటాయిం చారన్నారు. ప్రతి కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేసిన ఘనత చంద్ర బాబుకే దక్కుతుందన్నారు. సంచార జాతుల కు గౌరవం ఇచ్చిన ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. అది మరిచి వైసిపి ప్రభుత్వ హయాంలో డమ్మీ కార్పొరేషన్ పెట్టి ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా పూర్తిగా సంచార జాతులను వైసిపి మోసం చేసిందని అన్నారు. గత ఐదేళ్లలో మీరు సంచార జాతులకు చేసిందేమీ లేదని, మీ హయాంలో సంచార జాతులకు ఏం చేశారో చెప్పాలని పెంద్ర రమేష్ డిమాండ్ చేశారు.

అంగర వెళ్లే రహదారి గోతుల్లో నిలిచిన వర్షంనీరు

ప్రమాదకరంగా రహదారి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం నుంచి అంగర వెళ్లే ఆర్అండ్‌బి రహదారి ప్రమా దాలకు నిలయంగా మారింది. పలుచోట్ల రహదారిపై గోతుల పడి వాటిలో వర్షం నీరు నిలిచి పోవడంతో రహదారి మార్గం కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినప్పటికీ ఆ శాఖ అధికారులు పట్టించుకుపోవడం పట్ల వాహనదారులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని, గుంతలను, పూడ్చి సమస్య ను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎపిన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంఘం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. జాతీయ లోక్ కథాల రామచంద్రపురం కోర్టు ప్రాంగణంలో సెప్టెంబర్ 13వ తేదీన నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు కచ్చిదారులు పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవాధికార సంఘం శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు, మురారి గ్రామాల్లో ట్రాక్టర్ ట్రాలీలను చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివనాగబాబు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజువోలుకు చెందిన బి.రత్నరాజు, కడియం మండలం జేగురుపాడుకు చెందిన ఎం.శ్రీను, పి.తరుణ్, ఎం.వినయ్‌కుమార్ ఒక ముఠాగా ఏర్పడి రైతులు తమ పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్ ట్రాలీలను దొంగిలిస్తున్నారని తెలిపారు. అనకాపల్లి జిల్లా నాతవరం, తూర్పుగోదావరి జిల్లా సమిశ్రి గూడెం నుంచి ట్రాక్టర్లను తెచ్చి పొలాల వద్ద ఉన్న మూడు ట్రాలీలను దొంగిలించారని వివరించారు. వీరిపై నిఘా పెట్టి నిందితులను అరెస్టు చేసి వారి నుంచి నేరానికి వినియోగించిన ట్రాక్టర్‌ను, ఒక మోటార్ సైకిల్‌తోపాటు, మూడు ట్రాలీలను, రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు.

హత్య కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని నీలపల్లి పంచాయతీ మురళీనగర్‌లో పాలెపు శ్రీనివాస్‌ను హత్య చేసిన కేసులో యానాం కురసాంపేటకు చెందిన అంగాని రాజును కోరంగి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు.

బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో శృంగార వల్లభ స్వామిని దర్శించుకునేందుకు వెళుతున్న ఒక మహిళ మెడలో గుర్తు తెలియని దుండగుడు బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కుని పరారయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కాండ్రకోటకు చెందిన ఒబిలిశెట్టి విజయలక్ష్మి తన తోడికోడలతో కలిసి శనివారం నడుచుకుంటూ వల్లభ స్వామిని దర్శించుకునేందుకు శనివారం బయలుదేరారు. ఉలిమేశ్వరం - చదలాడ మార్గ మధ్యలో ఉన్న పామాయిల్ తోట వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడ పట్టుకుని చంపుతానని బెదిరించి మెడలోని 4 కాసుల బంగారు పుస్తెల తాడు బలవంతంగా లాక్కుని పొలాల మీదుగా పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు.

20 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం చెక్ పోస్ట్ వద్ద 20 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. యానం నుంచి తెనాలికి అక్రమంగా లారీలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సుంకరపాలెం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - నిడదవోలు

స్థానిక సిహెచ్‌సిలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం క్షయ వ్యాధిగ్రస్తుల గురించి ఇంటెన్సిఫైడ్ కేస్ ఫైండింగ్ క్యాంప్ డాక్టర్ ఫైయాజ్ అన్సారీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారికి కళ్లె పరీక్షలు, ఎక్సరే టెస్టులు చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫైయాజ్ అన్సారీ మాట్లాడుతూ చికిత్స విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీసర్వరాయ సుగర్స్ లిమిటెడ్ టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రెహానా, హెడ్ సిస్టర్ హెబ్సీబా తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన.... ఆవేదన...

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలక ప్రభుత్వం తీరుపై ఆందోళనలు పెల్లుబికాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాలతో సుమారు 10 వేల పింఛన్లు తొలగింపునకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వికలాంగులు ఒక్కసారిగా కదం తొక్కారు. జిల్లా కలెక్టరు కార్యాలయాల ఎదుట నిర్వహించిన ఆందోళనలలో వేలాది మంది భాగస్వాములయ్యారు. ప్రభుత్వం ఇచ్చే పింఛను ఆసరాతోనే జీవిస్తున్నామని, వైకల్యం ధృవీకరణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తా ఎలా బ్రతకాలంటూ ఉన్నతాధికారులను నిలదీసి తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ఒక్క అడుగు వెనక్కి వేసి పరిశీలిస్తామంటూ జవాబివ్వటంతో వికలాంగులకు కొంత ఊరటలభించినట్లయింది. మరో వైపు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయాల ఎదుట చేపట్టిన ఆందోళనలు చర్చనీయాంశం అయ్యాయి. పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, విద్యార్థుల అవసరాలకు తగ్గట్లుగా హాస్టల్స్ సంఖ్య పెంచటంతో పాటు ప్రస్తుతం ఉన్న హాస్టల్స్‌లో మౌళిక వసతులు కల్పించాలని విద్యార్థులు పోరు సలిపారు. అయితే పోలీసుల అత్యుత్సాహం ఈ ఆందోళనలను ఉద్రిక్తతంగా మార్చాయి. అయితే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని విద్యార్థుల వినతిని స్వీకరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపటతామంటూ జవాబిచ్చారు.

ఎరువు.... బరువు

ఖరీఫ్ సాగును బాలారిష్టాలు వెంటాడుతున్నాయి. గత పంటకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల కోసం రైతన్నలు ఆందోళనలు చేసిన విషయం విధితమే. ఎట్టకేలకు పెట్టుబడి సమకూర్చుకుని సాగు ప్రారంభించే నాటికి అధిక వర్షాలు నాట్లను నట్టేట ముంచుతున్నాయి. మరోవైపు యూరియా కొరత గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. గంటల తరబడి సొసైటీలు, ఎరువల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. ప్రస్తుతం అదునులో యూరియా చల్లకపోతే నష్టాలు తప్పవనే భయం వెంటాడుతోంది. రైతుల అవసరాలను గుర్తించి ఎరువులను అందించాల్సిన అధికారులు పూర్తి భిన్నంగా వ్యవహరించటం విమర్శలకు దారితీస్తోంది. గత ఏడాది ఖరీఫ్ పంటకు కేటాయించినట్లుగానే ఈ ఏడాది జిల్లాకు సరఫరా చేసినట్లు గణాంకాలు చూపిస్తున్నారు. అయితే అధికంగా కొనుగోలు చేసింది ఎవరు, అవసరాలకు మించి నిల్వలు ఎవరి వద్ద ఉన్నాయో గుర్తించాల్సిన బాధ్యత రైతులపై ఉంది. అదే విధంగా ప్రస్తుతం అవసరాలకు తగ్గట్లుగా ఎరువుల కొరత లేకుండా అందించేందుకు చర్యలు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

వరద గోదావరి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గోదావరి వరదలు పరివాహక ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. 2022లో జూన్ రెండో వారం మొదలుకొని సెప్టెంబరు వరకూ భారీ స్థాయిలో వచ్చిన వరదలు లంక గ్రామాలను రోజుల తరబడి జలదిగ్బంధానికి గురి చేసిన విషయం విధితమే. వరదల అనంతరం పర్యటనకు అప్పటి ముఖ్యమంత్రి బలహీనంగా ఉన్న ఏటిగట్ల పటిష్టతకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ హామీలు అమలు చేయటంతో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తాజాగా గోదావరికి వరద నీరు క్రమ క్రమంగా చేరుతోంది. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలు తోడవటంతో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. తాజాగా కాటన్ బ్యారేజీ వద్ద ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయి. గడిచిన వారంలో గోదావరి వరద ఉధృతి ఘనణీయంగా పెరగటం ఇది రెండోసారి.కూటమి ప్రభుత్వమైనా చిత్తశుద్ధితో బలహీన ఏటిగట్లు ఆధునీకరించేందుకుద చర్యలుచేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కొండ దిగనంటున్న కూరగాయలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత నెల రోజులుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విధితమే. శ్రావణ మాసం వెళ్లినా టమోటా కేజీ రూ.50 చొప్పున, కిలో మిర్చి రూ.100 చొప్పున జరుగుతున్న విక్రయాలు కొనుగోలు దారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.100 మార్కు దిగిరానంటున్నాయి. ప్రతి ఏటా సీజన్‌లో ఉల్లి ధరలు పెరగటం పరిపాటి. ప్రస్తుతం ఆ స్థానాన్ని టమోటాలు భర్తీ చేశాయి. ప్రతి వంటలోనూ వినియోగించే ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటటంతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. ప్రభుత్వం కనీసం నిత్యావసరాలైనా అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.25వేల విరాళం అందజేస్తున్న నాగేశ్వరరావు

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు పార్వతి రామలింగేశ్వరస్వామి, రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధికి దాత విరాళాన్ని శనివారం అందజేశారు. రిటైర్డ్ లైబ్రేరియన్ నైనాల నాగేశ్వరరావు వారి తల్లితండ్రులు సూర్య నారాయణ, వెంకటరమణల జ్ఞాపకార్థం రూ.25 వేల విరాళాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు నైనాల తమ్మారావు, మొల్లేటి సత్యనారాయణ, నైనాల ప్రసాద్ కు అందజేశారు ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ అభినంది ంచారు

బాల్యవివాహాలను అరికట్టేందుకు కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సదస్సులో పాల్గొన్న బాలికలు

ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. దానేలంక పంచాయతీ పరిధిలోని బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ శాంకుతల అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలనపై జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు మేజిస్ట్రేట్ రహంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల చదువు సమాజ పురోగతికి మార్గమన్నారు. చదువుకున్న విద్యార్థులు బాల్య వివాహాలను అరికట్టెందుకు కషి చేయాలన్నారు. సదస్సులో ఎస్ ఐ డి జ్వాలా సాగర్, పారా లీగల్ వాలంటీర్లు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

బాల్య వివాహాలు, వాటి వలన అనర్థాలపై రామచంద్రపురం కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.రామకృష్ణ విద్యార్థులు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం కోసం విద్యను అభ్యసించాలని 18 ఏళ్లు దాటిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలని, ఆరోగ్యము ఆడపిల్లలకు చాలా అవసరం అని తెలియజేశారు. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శారద విద్యార్థులు ఉద్దేశించి చైల్డ్ మ్యారేజ్ ఆక్ట్ గురించి తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో రామచంద్రపురం న్యాయవాదులు దోమ్మలపాటి సత్యనారాయణ, సన్నపు కుమారస్వామి, బి.శ్రీనివాసరావు, బి.సురేష్ , కె.సతీష్ గోపి, వసంత పాల్గొని విద్యార్థులకు కావలసిన న్యాయ సలహాలను అందించారు. ఈ కార్యక్రమం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ తరఫున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వై.పద్మజ, డాక్టర్ ఎన్‌వి.రమణ, బేగ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎన్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలంలో గణపతి నవరాత్రుల ముగిం పు సందర్భంగా జరగనున్న నిమజ్జనాల్లో నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించాలని ప్రజలకు అధికారులు విజ్ఞప్తి చేశారు. శనివారం కపిలేశ్వరపురం రెవిన్యూ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహశీ ల్దార్ జి.శ్రీనివాస్, ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, ఎస్ఐ హరీష్‌కుమార్ మాట్లాడారు. నిమజ్జన ప్రదేశాలలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అధికారులు ఇచ్చిన సూచనలు ప్రజలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, గజఈతగాళ్లు, పడవలు వంటి సదు పాయాలు కల్పిస్తున్నామని తెలి పారు. సాయంత్రం అయిదు గంటలలోపు గణేష్ నిమజ్జనాలు పూర్తిచే యాలని, డిజె సౌండ్ సిస్టమ్స్, బాణసంచా కాల్పులు పూర్తిగా నిషేధించబడ్డాయని ఎస్ఐ హరీష్ కుమార్ స్పష్టం చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఎస్ఐ హరీష్‌కుమార్ గోదావరి నది రేవులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ అర్జమ్మ, కార్యదర్శులు కామేశ్వర రావు, శివ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

మందేశ్వర స్వామి ఆదాయం రూ.1.59 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో ఉన్న శ్రీ మందేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అత్యధిక సంఖ్య లో యాత్రికలు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. తైలా భిషేకాలు ద్వారా రూ.1,17,760, అన్నప్రసాదం విరాళాలుగా రూ.42,040, మొత్తం వెరసి రూ.1,59, 800 వచ్చిందని సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు

సహచర విద్యార్థిపై దాడికి ఖండన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ర్యాగింగ్ పేరుతో సహచర విద్యార్థిపై దాడి చేసి ఇస్త్రీ పెట్టి తో కాల్చడం అమానవీయ సంఘటన అని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి బి.సిద్ధు శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. రాజమహేంద్రవరంలోని మోరంపూడిలో శ్రీ చైతన్య హాస్టల్‌లో ర్యాగింగ్ పేరుతో మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి గుత్రం విన్సెంట్ ప్రసాద్‌పై సహచర విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో అమానుషంగా హింసకు పాల్పడ్డారని అన్నారు. ఈ ఘటనపై హాస్టల్ యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహశీల్దార్ సమావేశం

ప్రజాశక్తి - మండపేట.

గుర్తింపు పొందిన అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండపేట రెవిన్యూ కార్యాలయంలో సహాయ ఓటరు నమోదు అధికారి తహశీల్దార్ పి.తేజేశ్వర రావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల క్లెయిమ్స్ స్టేటస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ ప్రపోజల్స్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ నాయకులు ఎంటి.రాజు, బిజెపి టౌన్ అధ్యక్షులు నాళం పణిప్రకాష్, పి.వీర్రాజు, వైసిపి నాయకులు యారమటి వెంకన్నబాబు, మండపేట టిపిఒ కె.శ్రీరమ్య, రాయవరం రీ సర్వే డిటి ఐ.సంధ్య, మండపేట ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.ఎ.మెహర్ బాబా, అసిస్టెంట్ మేకా శ్రీనివాస రావు పాల్గొన్నారు.

బాధితునికి అక్షయ సేవాసమితి చేయూత

ప్రజాశక్తి - రావులపాలెం

ఇటీవల అనారోగ్యానికి గురైన వ్యక్తికి రావులపాలెం అక్షయ సేవాసమితి శనివారం ఆర్థిక సాయం అందచేసింది. ఊబలంకకు చెందిన అత్తిలి శ్రీనివాస్ ఇటీవల పెరాలసిస్‌తో అనారోగ్యానికి గురికా వడం తో అక్షయ సేవాసమితిని సహాయం కోరారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో శ్రీనివాస్ ఫిజియోథెరపి చేయించుకొనేందుకు తమ వంతు సేవా సమితి రూ.10వేలు, కె.పావని రూ.1000, మిరియాల సుబ్బరాజు రూ.500 మొత్తం 11,500 శ్రీని వాస్‌కు అందచేశారు. బాధితుని కుటుంబం సహకరి ంచిన సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా హక్కులపై ప్రదర్శన

ప్రజాశక్తి - రామచంద్రపురం

వెల్ల గ్రామంలో పవన్‌కుమార్ బృందం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మహిళా హక్కులపై సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలపై హింస అంశంపై నాటిక ప్రదర్శన జరిగింది. కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు మహిళా సాధికారత, హింస నివారణ, చట్టపరమైన హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శన తిలకించారు.

యథేచ్ఛగా వెంచర్లు

అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యుల అసహనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీలో యథేచ్ఛగా వెంచర్లు ఏర్పాటువుతున్నా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంవహిస్తున్న అధికారుల తీరుపై కౌన్సిల్ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ముమ్మిడివరం కౌన్సిల్ హాలు నందు శనివారం చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ అనధి కార వెంచర్ల ఏర్పాటుతో అభివృద్ధికి రావలసిన నిధులు పక్కదారిపడుతున్నాయని ఆరోపించారు. వీటిపై చర్యలు తీసుకోవలసిన అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉందని ఆగ్రహం వ్యక్తంచేవారు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా సుజాత

ప్రజాశక్తి -నిడదవోలు

కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులుగా దారపురెడ్డి సుజాత నియామకమయ్యారు. రాజమహేంద్రవరంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టికె.విశ్వేశ్వరరెడ్డి ద్వారా ఆమె నియామకపత్రాన్ని అందుకున్నారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, నియోజకవర్గ కో ఆర్డి నేటర్ మేడవరపు భద్రం దొర, రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల కొరత లేదు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలంలో ఎరువులకు కొలతలేదని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గోపాలకృష్ణ తెలిపారు. మండలంలో 1,156 టన్నులు అవసరం కాగా విడతల వారీగా 744.32 టన్నులు దిగుమతి అయ్యాయని, మిగిలిన 420.13 టన్నులు యూరియా వచ్చే ఒకటో తేదీ నుంచి తేదీల్లో విడతల వారీగా వస్తాయని ఆయన తెలిపారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) ప్రత్తిపాడు
I.A.No.414/2021
O.S.No.244/2021

Between:-
దాడిశెట్టి సత్యన్నారాయణ అనే సత్తిబాబు మరియు ఇతరులు ...పిటిషనర్సు/వాదులు
మరియు
దాడిశెట్టి నాగరాజు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ప్రకటన
పై నంబరు కేసును పై కోర్టులో వాదులు/పిటిషనర్లు రెస్పాండెంట్స్/ప్రతివాదులపై దాఖలు చేసినారు. 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది అయిన దాడిశెట్టి నాగేశ్వర్రావు తండ్రి సత్యన్నారాయణ అనే సత్తిబాబు, వీరవరం గ్రామం, కిర్లంపూడి మండలం,కు శ్రీయుత కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది అయిన దాడిశెట్టి నాగేశ్వర్రావు హాజరుకై గౌరవనీయ కోర్టువారు ది. **09-09-2025వ** తేదీ నాటికి వాయిదా వేసినారు. **ది.09-09-2025వ** తేదిన 3వ రెస్పాండెంట్/3వ ప్రతివాది పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి తన ఆక్షేపణలు తెలియజేయవలెనని, అట్లుకాని ఎడల పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరుపై)
బుగత వెంకట శివన్నారాయణ
అడ్వకేట్, ప్రత్తిపాడు
సెల్.9849064436

IN THE COURT OF THE VII[th] ADDITIONAL JUNIOR CIVIL JUDGE (Spl. JFCM for Proh. and Excise Court)), KAKINADA
O.S. No.550 / 2024
Between:
Batchu N.V.R. Sekhar ...Plaintiff
and
Neha Mehta & 2 others ...Defendants
Defendant No.2: HDFC Bank Ltd., rep. by its Branch Manager, Senapati Bapat Marg, Lower Parel (West), Mumbai - 400 013, Maharashtra State.
Defendant No.3: M/s. Datamatics Business Solutions Ltd., Plot No.B-5, Part-B, Crossline, MIDC Marol, Andheri (East), Mumbai - 400 093, Maharashtra State.
పై నెంబరు దావాలో షెడ్యూలు దాఖలా HDFC Bank Ltd. 100 షేర్స్ అనగా ఈ క్రింది షెడ్యూలు షేర్స్‌ను, అందలి బెనిఫిట్స్‌ను వాదివి అని డిక్లేర్ చేస్తూ ట్రాన్స్‌ఫర్ చేయించమని కోరుచూ పై దావా దాఖలుచేసి యున్నారు. సదరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.**11-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Plaint Schedule:

S.No.	Folio No.	Certificate No.	Distinctive Nos.	No.of Shares
1	HB 457520	562804	174978301-174978400	100

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చక్కా N.V.S. శ్రీనివాస్
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9848293766

CHANGE OF NAME
I, **KUNDRAPU JANAKI ATCHYUTA SIVA SATYANARAYANA** (old Name), S/o. Appanna, R/o. D.No.16-40-2/1, Sambamurthy Nagar, Balavenkata Nagar, Kakinada, Kakinada Urban Mandal, Kakinada District, A.P. I have changed my name from **KUNDRAPU JANAKI ATCHYUTA SIVA SATYANARAYANA** (old Name) to **KUNDRAPU JANAKI ATCHUTHA SIVA SATYANARAYANA** (new Name). This is for all records.

దస్తావేజులు పడిపోయినవి
పెద్దాపురం వరహాలయ్యపేటకు చెందిన మలిరెడ్డి వెంకటలక్ష్మి,భర్త.వెంకటరమణ, తెలియజేయునది ఏమనగా నాకు తూర్పుగోదావరి జిల్లా కడియం సబ్‌రిజిస్ట్రార్ కార్యలయ పరిధి కడియంమండలం, కడియం గ్రామపంచాయితీ పరిధి కడియం గ్రామం తాలూకు జిరాయితీ పల్లం సర్వే నెంబరు **635/1 లో** పురా **య.2-94** సెంట్లులో దరిమిలా రెవెన్యూ వారి రికార్డుల ప్రకారం వున్న సర్వేనెంబర్లు, **635/1ఎ, 635/2ఎ, 645/2హెచ్, 645/2ఐ**,లలో దాఖలా సదరు దస్తావేజు రీత్యానేను క్రయంపొందిన ఉత్తరం వైపు **య.1-70** సెంట్లుకు ప్రస్తుత రెవెన్యూ రికార్డుల ప్రకారం **య.1-01సెంట్లు** వ్యవసాయ భూమి కలదు. ఈ భూమికి సంబందించిన దస్తావేజులు నెంబర్ **1146/2025** తీసుకుని **ది.19-08-2025వ** తేదీన రాజమండ్రి నుండి పెద్దాపురం ఆర్టీసీ బస్సులో వచ్చి చూసుకోగా దస్తావేజులు కనిపించలేదు. ఈ దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
మలిరెడ్డి వెంకటలక్ష్మి
భర్త వెంకటరమణ, వరహాలయ్యపేట
పెద్దాపురం,తూ॥గో॥జిల్లా
సెల్.7780584198

IN THE COURT OF THE Ist ADDL SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No. 1/2024 in
O.S.No.995/2014
Between:-
Inuganti Rangababu ...DHr/Plaintiff
And
Gantimalla Chittamani & another ...JDRs/Defendants
To.
JDR-1. Gantimall Chittamani, W/o. Apparao, D.No.2-110/8, Indrapalem, Kakinada.
పై నెంబరు అమలు గ్రంథములో 1వ JDR అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.17-09-2025** తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయ డమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్, కాకినాడ
సెల్.9866211196

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.10/2025 in O.S.No.397/2014
Between:
State Bank of Mysore, an Associate of State Bank of India, under State Bank of India (Subsidiary Bank) Act, 1959 and having its principle place of business at various places and one such branch at Bhanugudi Junction, rep. by its Branch Manager, Kakinada. ...DHr
and
Vasamsetti Apparao and others ...JDrs
To: **1: Vasamsetti Apparao**, S/o. Suryanarayana, Hindu, Business, D.No.3-17-44, Flat No.1 and 2, 1st Floor, Godarigunta, Kakinada.
2: Vasamsetti Sureshwar, S/o. Appa Rao, Doctor by Profession, D.No.3-17-44, Flat No.1 and 2, 1st Floor, Godarigunta, Kakinada.
పై నెంబరు అమలుగ్రంథములో 1వ మరియు 2వ JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-09-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE PRIN-CIPAL JUNIOR CIVIL JUDGE RAMACHNADRAPURAM
O.S.68/2025
Between:-
మల్లిడి వీర్రాఘవరెడ్డి S/o.సత్యనారాయణ రెడ్డి,Age 47 years, D.No.8-123 వ్యవసాయం మరియు వ్యాపారం, పసలపూడి, రాయవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...వాది
మరియు
ఉర్రింకల శ్రీనివాసరావు, S/o. తాతారావు, Age 43 years, D.No.5-92, వ్యాపారం బచ్చువానిచెరువు, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...ప్రతివాది
దావాసమను
పై నెంబరు దావాలో వాది మల్లిడి వీర్రాఘవ రెడ్డి తనకు రావలసిన ప్రోనోటు **రూ.5,00,000/-**లకు గాను దావా మొత్తం **రూ.8,30,667/-లకు** నీపై కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీయొక్క హాజరు నిమిత్తం పై నెంబరు దావాను **ది.16-09-2025** తేదికి పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున సదరు దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు, వాదనలు ఏమైన వుంటే వాయిదా రోజు ఉదయం **10.30 గంటలకు** పై కోర్టు నందు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి దాఖలు చేసుకోవలెను. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
కె.వి.వి.యస్.రామకృష్ణారెడ్డి
రామచంద్రపురం వాదితరపు అడ్వకేట్
ది.29/08/2025 సెల్.9441639225

IN THE COURT OF THE PRIN-CIPAL JUNIOR CIVIL JUDGE RAMACHNADRAPURAM
I.A.No.117/2025,
O.S.No.68/2025
Between:-
మల్లిడి వీర్రాఘవరెడ్డి S/o.సత్యనారాయణ రెడ్డి,Age 47 years, D.No.8-123 వ్యవసాయం మరియు వ్యాపారం, పసలపూడి, రాయవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...పిటీషనరు/వాది
మరియు
ఉర్రింకల శ్రీనివాసరావు, S/o. తాతారావు, Age 43 years, D.No.5-92, వ్యాపారం బచ్చువాని చెరువు, భీమనపల్లి, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది
నోటీసు
పై నెంబరు పిటీషనులో పిటీషనరు మల్లిడి వీర్రాఘవరెడ్డి నీయొక్క స్థిరాస్థి D.No.5-83 గల R.C.C.డాబా ఇంటిని తోడ జప్తు చేయమని కోరుచు పై నెంబరు పిటీషన్ను దాఖలు చేసి యున్నాడు. సదరు పిటిషను **I.A.No.117/2025** నందు నీకు ఆక్షేపణలు గానీ వాదనలు గాని వుంటే పై కోర్టు నందు వాయిదా రోజు **ఉదయం 10.30** గంటలకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి దాఖలు చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
కె.వి.వి.యస్.రామకృష్ణారెడ్డి
రామచంద్రపురం వాదితరపు అడ్వకేట్
ది.29/08/2025 సెల్.9441639225

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.PNO.62/2012, O.S.No.38/2008
Between:-
రాయుడు వెంకట పద్మావతి,భర్త నగేష్, రామలింగరాజు నగర్, బండారులంక రోడ్డు, ఈదరపల్లి, అమలాపుం ...పిటిషనరు/డి.హెచ్.ఆర్
మరియు
1. కాంద్రేగుల సత్తిబాబు అనే సత్యనారాయణ(డైడ్)
2. కాంద్రేగుల కనకదుర్గ, భర్త(లేటు) సత్తిబాబు అనే సత్యనారాయణ, డో.నెం.1-12, సీతారామ పాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
3. కాంద్రేగుల గణపతి రవికాంత్, తండ్రి(లేటు) సత్తిబాబు అనే సత్యనారాయణ, డో.నెం.1-12, సీతారామపాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
4. పితాని నాగదుర్గ మల్లేశ్వరి, C/o.పితాని వెంకటేశ్వరరావు(రిటైర్డ్‌టీచరు) సీతారామపాలెం, నందంపూడి, అంబాజీపేట మండలం
5. కట్టా శ్రీ లక్ష్మి, భర్త గణేష్ , శ్రీరామపురం రామాలయం దగ్గర, అమలాపురం ...రెస్పాండెంట్లు/జె.డి.ఆర్.లు
వేలం ప్రకటన
దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం **2 టు 5 రెస్పాండెంట్లు/జె.డి.ఆర్.లు** సంపూర్ణస్వాధీన హక్కు భుక్తములలో వున్న యీ క్రింది షెడ్యూలు స్థిరాస్తి **ది.08-09-2025 సం॥ తేదీని** ఉదయం **గం॥10.30ని॥ల** నుండి పైన తెలిపిన వారి కోర్టులో వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొన దలచినవారు పిటిషనరు ప్లీడరుగారిని గాని, కోర్టు అమీనా వారిని గాని సంప్రదించి వేలంపాట షరతులు తెలుసుకొనవలెను.
షెడ్యూలు
తూర్పుగోదావరిజిల్లా ప్రస్తుతం డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం, అంబాజీపేట సబ్‌రిజిస్ట్రీ నందంపూడి గ్రామం పంచాయితీ, జిరాయితీ మెరక-డ్రై ఆర్.ఎస్.నెం. 36/2బి లోని 0-94సెంట్లులో 0-52సెంట్లులో 0-10సెంట్లు చ॥గ॥406 స్థలంలో నిర్మించబడిన ఆర్.సి.సి.డాబానకు హద్దులు.
తూర్పు :- నూకల బాలాజీ రాంబాబు స్థలం
దక్షిణం :- నూకల బాలాజీ రాంబాబు స్థలం
పడమర:- రోడ్డు
ఉత్తరం :- నందంపూడి పరమేశ్ స్థలం
ఈహద్దులు మధ్య 0-10సెంట్లు స్థలం అందలి ఆర్.సి.సి.డాబా ఫలవృక్షములు యోజిమెంటు హక్కులు సర్వం సహా.
డి.హెచ్.ఆర్.విలువ. రూ.5,00,000/-
మహ్మద్ ఇక్బాల్
పిటిషనరు తరపు న్యాయవాది
అమలాపురం అమలాపురం
ది.30-08-2025 సెల్.9848485961

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు వారి కోర్టులో
ఐ.ఎ.నెం.7/2021, ఓ.యస్.నెం.100/2009
Between:-
అయితం కోటసత్యం, తండ్రి సత్యం, హిందు, పురుషుడు, వయస్సు 76 సం॥లు., వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥జిల్లా.
పిటీషనరు/వాది:-
And
1 అయితం దుర్గారావు, తండ్రి సత్యం, హిందు, పురుషుడు, వయస్సు 80 సం॥లు., వ్యవసాయం, రామాలయం ఎదురుగా వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥ జిల్లా.
2 అయితం అచ్చమ్మ, భర్త దుర్గారావు, హిందు, స్త్రీ, వయస్సు 66సం॥లు., వేగేశ్వరపురం గ్రామము, తాళ్ళపూడి మండలము, తూ॥గో॥జిల్లా.
3 పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు, హిందు, స్త్రీ. వయస్సు 66 సం॥లు., గృహిణి, డోరు నెం.1-26, హుక్కుంపేట గ్రామము, గోపాలపురం మండలము, తూ॥గో॥జిల్లా.
4 ఆకుల ఉమా లక్ష్మి, భర్త నాగరాజు, హిందు, స్త్రీ. వయస్సు 45 సం॥లు.. గృహిణి. చర్చుకు ఎదురుగా, అప్పలరాజుగూడెం, టి.నరసాపురం మండలము.
5 అందే సూర్య చంద్రరావు, తండ్రి పెద నరసన్న, హిందు, పురుషుడు, వయస్సు 56 సం॥లు.డోరునెం4-17, పెనకనమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
6 అందే గిరీష్ కుమార్, తండ్రి సూర్య చంద్రరావు, హిందు, విద్యార్థి, పురుషుడు, వయస్సు 35 సం॥లు.. డోరునెం.4-17. పెనకనమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
7 అందే దుర్గాబాను శ్రీ కిరణ్, తండ్రి సూర్య చంద్రరావు, హిందు, పురుషుడు, విద్యార్థి, వయస్సు 29 సం॥లు. డోరునెం.4-17, పెనక నమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
(6,7 ప్రతివాదులు మైనర్లు అయి నందున గార్డియన్ తండ్రి అందే సూర్య చంద్రరావు 5వ ప్రతివాది)
8 ఇంటి నాగమణి, భర్త సుబ్బారావు, హిందు, స్త్రీ, గృహిణి, వయస్సు 74 సం॥లు., డోరునెం.2-56, జమ్మిచెట్టు వీధి, చాగల్లు, చాగల్లు మండలము.
9 ఎలుబండి అమ్మాజి అనే పాప, భర్త వెంకట సుబ్బారావు, వయస్సు 71 సం॥లు., డోరునెం. 4-67, పెనకనమెట్ట గ్రామము, కొవ్వూరు మండలము.
1,2,3,4,5,6,7,8,9 రెస్పాండెంట్లు/ప్రతివాదులు
3వ రెస్పాండెంటు/ప్రతివాది
పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు, హిందు, స్త్రీ, వయస్సు 66 సం॥లు., గృహిణి, డోరు నెం.1-26, హుక్కుంపేట గ్రామము, గోపాలపురం మండలము, తూ.గో. జిల్లా,
పై నెంబరు పిటీషను నందు 3వ రెస్పాండెంటు/ప్రతివాది అయిన పెద్దిశెట్టి సూర్యకుమారి, భర్త రాయుడు అను మీకు కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా 3వ రెస్పాండెంటు స్వగ్రామము అయిన హుక్కుంపేట గ్రామమునకు ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు పోస్టు ద్వారా నోటీసులు పంపించిననూ మీరు బుద్ధి పూర్వకముగా నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము Substitute Service ద్వారా నోటీసు అమలు నిమిత్తం ఈ ప్రకటన వేయడమైనది. పై నెంబరు పిటీషను నందు మీకు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది. 09-09-2025** వ తేదీన ఉదయం **గం॥10.30ని॥లకు** పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల మీ పరోక్షమును తీర్మానించబడును.
(పై ప్రకటన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బి.భారతి
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
ది.30-08-2025 సెల్.9490718855